

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com


చిత్తూరు తిరుపతి

గురువారం 12 జూన్ 2025



వీధివీధినా బెల్ట్ షాపులు

# తడలో... బెల్ట్‌పై కొరవడిన నిఘా..!



- గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం.
- గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు.
- చూసీ చూడనట్లు ఎక్సైజ్ అధికారుల తీరు.
- మద్యం సరఫరా చేసే దుకాణాలపై చర్యలు శూన్యం



**సూళ్లూరుపేట, తడ, మేజర్‌న్యూస్:** తడ మండలంలోని అన్ని గ్రామాల్లో మద్యం ఏరులైపారుతోంది. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ దందా జోరు పెరుగుతున్నది. ప్రతీ గ్రామానికి మెడికల్ షాప్ ఉంటుందో ఉండదో తెలియదు కానీ, వీధికొక బెల్ట్‌షాప్ ఉంటుందంటే అతిశయోక్తి కాదు. కూటమి ప్రభుత్వ పాలనలో తడ మండలంలో మద్యం ఏరులైపారుతోంది. రోడ్లపైనే గ్రామాల మధ్యలో గ్లాసులు గలగలలాడుతున్నాయి. వందల సంఖ్యలో వెలసిన బెల్ట్‌షాపుల్లో మద్యంఅమ్మకాలు యథేచ్ఛగా జరుగుతు న్నాయి. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత అధికార పార్టీకి చెందిన నాయకులు సిండికేట్‌గా ఏర్పడి మద్యం అమ్మకాలను విపరీతంగా పెంచారు. దాదాపుగా అన్ని రకరకాల బ్రాండ్లు అందుబాటులోకి వచ్చాయి తడ మండలంలోని తడ, రామాపురం, చెనిగుంటలో బ్రాందీ షాపులు ఉన్నాయి వాటి నుండి గ్రామాలకు తరలిస్తున్నారు అక్కడ బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి విక్రయాలు సాగిస్తున్నారు ప్రధానంగా వాటంబేడు, మాంబట్టు, అక్కంపేట, అండగుండల కాదలూరు, కట్టవ, కారూరు, రామాపురం, పన్నంగాడు,తడ కుప్పం, చేనిగుంట, అండగుండాల, వెండ్లూరు పాడు, తడబజార్‌లో 24గంటలు మద్యం అందుబాటులోఉంచారు. అధికారపార్టీ కూటమి నాయకులు. తడ మండలం వ్యాప్తంగా రోజుకి అక్రమ బెల్ట్ షాపుల ద్వారా లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు అక్రమార్కులు. పండుగల రోజుల్లో రోజూవారీ అమ్మకాలు దాదాపు పదిరెట్లు

మిగతా 2లో

## స్వర్ణ కవచంలో మెరిసిన శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి

**తిరుమల, మేజర్‌న్యూస్:** సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారికి స్వర్ణ కవచ సమర్పణ వేడుకగా జరిగింది. అనంతరం సహస్రదీపాలంకార సేవలో స్వామి, అమ్మవార్లు బంగారు కవచంలో దర్శనమిచ్చారు. ఆ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు.



## వైభవంగా ముగిసిన జ్యేష్ఠాభిషేకం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన జ్యేష్ఠాభిషేకం బుధవారం ఘనంగా ముగిసింది. చివరిరోజు ఉభయదేవేరులతో కలిసి శ్రీమలయప్పస్వామివారు బంగారు కవచంలో పునర్ దర్శనమిచ్చారు. మళ్లీ జ్యేష్ఠాభిషేకం వరకు సంవత్సరం పొడవునా స్వామి, అమ్మవార్లు ఈ బంగారు కవచంతో ఉంటారు. ఉదయం మలయప్పస్వామి వారు ఉభయనాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహా

మిగతా 8లో



ముఖ్యమంత్రి ఇలాఖాలో

## ప్రైవేటు బడుల్లో..దోపిడి షురూ..!

- పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా ఫీజుల వసూలు
- యూనిఫామ్స్, నోట్, పాఠ్యపుస్తకాల విక్రయాలు
- కుప్పంలో ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్యం
- నియంత్రణపై కానరాని చర్యలు
- సదుపాయాలు అంతంతే..!
- ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** నాణ్యమైన విద్య అందించాలనే తాపత్రయంతో అప్పు చేసి మరి తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపిస్తున్నారు తల్లి దండ్రులు. ఇదే అదనుగా చేసుకొని కుప్పం పట్టణంలో కొన్ని ప్రైవేటు యాజమాన్యాలు పుస్తకాలు, దుస్తులు, బూట్లు, ఫీజులతో దోపిడికి పాల్పడుతున్నారు. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ దోపిడికి పథకాలు రచిస్తున్నాయి. తమ పిల్లల ఉన్నత చదువులకోసం తల్లిదండ్రులు ఎంతైనా ఖర్చు చేస్తారన్న బలహీనతను ఆసరాగా తీసుకొని అడ్డగోలుగా ఫీజులు వసూలు చేసేందుకు సమాయత్తం అవుతున్నాయి. ఇంతకాలం పట్టణాలకే పరిమితమైన దోపిడీ ఇప్పుడు పల్లెల్లోనూ విస్తరించింది. తమ పిల్లల చదువు కోసం తల్లిదండ్రులు ఎంతైన ఖర్చు చేస్తారన్న బలహీనతను ప్రైవేట్ పాఠశాల యజమానులు ఆసరాగా తీసుకుంటున్నారు. ఫీజులు ఎంత పెంచినా అడిగే వారుండరని ఇష్టారీతిగా పెంచుతున్నారు. తమ పాఠశాలలో మెరుగైన వసతులు ఉన్నాయని, రంగు రంగుల కర పత్రాలు ముద్రించి ప్రచారం చేస్తున్నారు. ప్రతీ ప్రైవేట్ పాఠశాలలో 30 నుంచి 40శాతం ఫీజులు పెంచుతున్నారు. దీనికి తోడు విద్యార్థుల యూనిఫామ్స్, పుస్తకాలు అయా పాఠశాలలకు అనుబంధంగా కొన్నిషాపుల యజమానులతో బేరం కుదుర్చుకుంటున్నారు. తమ పాఠశాలలకు సంబంధించిన పుస్తకాలు ఎక్కడా లభించవని, తాము చూపించిన దుకాణంలోనే దొరుకుతాయని విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ప్రతి ఏటా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేయాల్సి ఉన్నప్పటికీ వారు ఏసీ గదులను విడిచి బయటకు రావడం లేదనే ఆరోపణలు ప్రజల నుండి వస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల దోపిడీని

మిగతా 8లో



## చిత్తూరులో ఓ వ్యక్తి అరెస్ట్ వన్ టౌన్ సీఐ



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** కత్తితో బెదిరించి నగదు, సెల్ ఫోన్ అపహరించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు చిత్తూరు వన్ టౌన్ సీఐ మహేశ్వర్ బుధవారం తెలిపారు. జానకారపల్లికి చెందిన అజయ్ కత్తితో తనను బెదిరించినట్లు నగరానికి చెందిన మల్లికార్జున రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు పంపించినట్లు సీఐ తెలిపారు.

## కేంద్ర మంత్రికి స్వాగతం పలికిన బాలాజీ



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పర్యటన నిమ్మితం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న కేంద్ర సహాయ హెూంశాఖ మంత్రి బండి సంజయ్‌కు స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి దుసాలువతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. వీరితో పాటు టీటీడీ పాలక మండలి సభ్యులు బీజేపీ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి కోలా ఆనంద్ సామంచి శ్రీనివాసులు స్వాగతం పలికారు.

## పూర్వ వీధుల్లో ఊరేగిన గేరిగ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న తూర్పు అరుంధతి వాడలో వలసిన మాతమ్మ తిరునాళ్ళు సందర్భంగా బుధవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద గేరిగపురవీధుల్లో ఊరేగించారు. కార్వేటిన గ్రామంలో కూడా ఊరేగించారు. భక్తులు కర్పూర హారతులకి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తిరునాళ్ల కమిటీ సభ్యులు యువకులు మహిళలు పాల్గొన్నారు.



## తిరుపతి సహాయసంచాలకులు బాధ్యతలు స్వీకరణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి సహాయ సంచాలకులుగా వేలాయుధం బుదవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి, రాజంపేట, అనంత పురం ప్రాంతాలలో సమాచార పౌరసంబంధాల కార్యాలయాలలో డివిజనల్ పిఆర్ఓగా విధులు నిర్వహించారు. అనంతరం అనంతపురం, సమాచార పౌర సంబంధాల కార్యాలయంలో పదవులు నిర్వహించారు. శ్రీసత్యసాయి జిల్లాలో పదవులు నిర్వ హిస్తూ, ఇటీవల ప్రభుత్వ బదలి ఉత్తర్వులు మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమన్షు శుక్ల ఉత్తర్వులు మేరకు తిరుపతి, సహాయ సంచాలకులుగా వేలాయుధం పదవి బాధ్యతలు చేపట్టారు.



## అన్నదాత సుఖీభవ వచ్చే రైతులు ఈ కేవైసీ తప్పనిసరి

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ నగదు తీసుకొని ప్రతి రైతు ఈ ఏడాది (2025) రైతు భరోసా నగదు రైతులు ఖాతాల్లో రావాలంటే రైతులు 13వ తేదీ లోపు సచివాలయాల్లోని వ్యవసాయ శాఖ అధికారుల దగ్గర ఆధార్ కార్డు తీసుకుని వెళ్లి ఈకేవైసీ(వేలిముద్ర)వేసుకోవాలని పూతలపట్టు మండలం వ్యవసాయ అధికారి మధుర వాణి తెలిపారు. బుధవారం తేనే పల్లె రైతు భరోసా కేంద్రంలో ఈకేవైసీ గురించి రైతులకుతెలిపారు. ఏఓ మాట్లాడుతూ ఈకేవైసీ చెయ్యని రైతులకు ప్రభుత్వం అందించే రైతు భరోసా నగదు రాదని తెలిపారు. రైతు సోదరులు ఈ విషయాలను గుర్తు పెట్టుకోవాలని కార్యక్రమంలో నీలిమ. ప్రభావతి రైతుల పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ పథకానికి ఈ కేవైసీ తప్పనిసరి

**శాంతిపురం మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నదాత సుఖీభవ పథకానికి రైతులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.అప్పోజి పత్రికా ప్రకటనలో తెలిపారు. మండలంలో 8776 అన్నదాత సుఖీభవ అర్హత గల రైతులు ఉన్నారు. కనుక రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది ద్వారా ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ చేసుకోవాలని అర్హుల పేర్లు ఆయా రైతు సేవా కేంద్రాల్లో వివరాలు ఉన్నాయని తెలిపారు. వెంటనే ఈ కేవైసీ అయ్యేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం పథకం అమలుకు రైతులకు సమాచార నిమిత్తం తెలియపరు స్తున్నట్లు తెలిపారు. కనుక మండలంలోని రైతులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవాలని కోరారు.



## చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** మల్లికార్జున రెడ్డి అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తి కత్తితో బెదిరించి సెల్ఫోన్ నగదు దోచుకెల్లిన కేసు వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదయింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన వన్ టౌన్ పోలీసులు బుధవారం చిత్తూరు జానకారపల్లి పల్లికి చెందిన అజయ్ కుమార్ అలియాస్ సింగమలై అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ మహేశ్వర్ తెలిపారు.

# తడలో బెల్ట్‌పై కొరవడిన నిఘా..!

(మొదటిపేజీ తరువాయి)

అమ్మకాలు అక్రమ బెల్ట్ షాపుల్లో లక్షలు దాటుతోంది. తమ ప్రభుత్వంలో ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి అమ్మకాలు ఇచ్చినప్పటికీ బెల్ట్ షాపులపై కొరడా గులిపిస్తామంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటనలు గుప్పించారు. అయితే ఆయన మాటలను లెక్కచేయకుండా అధికారపార్టీ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మండల వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో బెల్ట్ దుకాణాలు నడుస్తున్నాయి. పట్టణ ప్రాంతాల్లో అయితే ప్రతీ 10 బడ్డీ దుకాణాల్లో 8 షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. క్వార్టర్ బాటిల్ పై రూ.30 నుంచి రూ.50 అదనంగా వసూలు చేస్తున్నారు.

బెల్ట్ షాపుల్లో మాత్రం 24 గంటలూ మద్యం అందుబాటులో ఉంటుంది. ఏపీ బ్రాండ్లే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన కొన్ని బ్రాండ్లు సైతం ఇక్కడ విక్రయిస్తున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. తాగునీరు అందుబాటులో లేని మారుమూల ప్రాంతాల్లో సైతం మద్యం ఏరులై పారుతుంది. గుడి, బడి అనే తేడా లేకుండా సమీప ప్రాంతాల్లో సైతం మద్యంవిక్రయాలు జరుగుతున్నాయి. నివాస గృహాల మధ్యనే బెల్ట్ షాపుల ద్వారా ఇళ్ల మధ్యే బహిరంగంగానే పగలు, రాత్రి అనే తేడా లేకుండా అమ్మకాలు జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు కనీసంగా అటువైపు చూడకపోవడం శోచనీయమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నివాస ప్రాంతాలకు అతి చేరువలో బెల్ట్ షాపుల్లో మందుబాబులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తుండగా అటువైపు వెళ్లే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల మందు బాబుల మధ్య వివాదాలు జరుగుతుండగా ఘర్షణ వాతావ రణం నెలకొనడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వం విచ్ఛలవిడిగా మద్యాన్ని ఏరులై పారిస్తుండడంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్ని ప్రాంతాల్లో బెల్టుషాపులు బహిరంగంగానే అమ్మకాలు జరుపుతున్నా సంబంధిత ఎక్సైజ్‌శాఖ అధికారులు పట్టి పట్టనట్లే వ్యవహరిస్తుండడంపై అనేక ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. మామూళ్ల మత్తులో జోగుతూ కావాలనే పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని వారిపై విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు కొన్ని చోట్ల మద్యం దుకాణాల యజమానులు నాసిరకం మద్యం అమ్ముతూ సామాన్యుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు సిండికేట్‌గా మారి ధరలను విపరీతంగా పెంచి పేదల జేబులను కొల్లగొడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. ఇటీవల ఎక్సైజ్ ఉన్నత అధికారులు బ్రాందీ షాపులు ముందర ఎలాంటి కూల్ డ్రింక్ షాపులు కానీ ఉండకూడదని, బ్రాందీ షాపుల వద్ద మద్యం సేవించకూడదని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఉన్నత అధికారుల ఉత్తర్వులు కూడా లెక్కచేయకుండా మద్యం అమ్మకాలు కొనసాగిస్తూ కూల్ డ్రింక్ షాపులు నిర్వహిస్తూ బ్రాందీ షాపుల వద్ద తాగిస్తున్నారు బ్రాందీ షాపు యాజమాన్యం. దీనిపై పలు పత్రికలలో వార్తలు వచ్చినప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకున్న దాఖలు లేకుండా పోవడంతో ప్రజలు వీరిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ ఆదాయమే పరమావధిగా భావిస్తూ ఎక్కడికక్కడ బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకప్పుడు బెల్టు దుకాణాలు కనిపిస్తే కఠిన చర్యలు తీసుకున్న అధికారులు ఇప్పుడు గ్రామ గ్రామానా, ఊరు వాడ అనే తేడా లేకుండా వీధి వీధినా బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నా కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలోనే ప్రజల నుంచి పెద్ద ఎత్తున పిర్యాదులు అందుతున్నా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది.



**తరుచూ గొడవలు....** వైన్సులు రాత్రి 10 గంటలకు మూసివేయడంతో మందుబాబులు బెల్ట్ షాపుల్లో కొనుగోలు చేయడానికి వచ్చి తరుచూ గొడవలు సృష్టిస్తున్నారు. ఆయా షాపుల పక్కనున్న కుటుంబాలకు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తున్నారు. మద్యం సెవించి నా మందు బాబులు భీభత్సం సృష్టించి ప్రజలకు చుక్కలు చూపిస్తున్న . అధికారులు పట్టించుకోకపోవడంతో మద్యం మాఫియా ఆడిందే ఆటగా పాడింది పాటగా మారింది. ఈ బెల్టాపులను నిర్మూలించి ప్రశాంతత కల్పించాలని ఉన్నత అధికారులను తడ మండల ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల కనుసన్నల్లోనే....** తడ మండలంలో ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే మద్యం దందా జరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలం వ్యాప్తంగా కొన్ని వందల బెల్ట్ షాపులు వెలిసినా ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నెలనెలా మామూళ్లు తీసుకుంటున్నారని, అన్నీ తెలిసి చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తున్నది. మరోవైపు మద్యం యజమానులు, బెల్ట్ షాపు నిర్వాహుకులు, అధికారుల మధ్య ఒప్పందాలతోనే ఈ దందా కొనసాగుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు స్పందించి మద్యం దందాను అడ్డుకోవాలని తడ మండల ప్రజలు కోరుతున్నారు.

# నేటి నుండి రాంప్, మండీల ద్వారా మామిడి కొనుగోలు చేయవచ్చు

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** నేటి నుండి రాంప్,మండీలు వారు మామిడి కొనుగోలు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డిలతో కలిసి రాంప్, మండీలు ద్వారా మామిడి కొనుగోలు అంశాల పై రాంప్,మండీల వ్యాపారస్తులు, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి రాంప్,మండీలు వారు మామిడి కొనుగోలు చేసుకోవచ్చునని తెలిపారు. రాంప్, మండిల వ్యాపారస్తులు తప్పని సరిగా మార్కెట్ ఏ డి వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే మామిడికాయలు కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తోతాపూరి మామిడికి మద్దతు ధర ప్రకటించిన దీన్ని పూర్తిస్థాయిలో రైతులకు న్యాయం జరిగేలా రాంప్, మండిల వ్యాపారస్తులు సహకరించాలన్నారు. రాంప్, మండీల వారు ఏ రైతుల నుండి ఎన్ని టన్నుల కొనుగోలు చేశారు. రైతు పేర్లు మామిడికాయల లారీలు ఏ కంపెనీకి లేదా ఇతర రాష్ట్రలకు వెళుతున్నా అంశాలను,



ప్రాసెసింగ్ కంపెనీ వద్ద షిఫ్ట్‌లు వారీగా విధులు నిర్వహిస్తున్న ఇన్చార్జిలను నియామకం చేయడం జరుగుతుందని అందులో ఒకరు కచ్చితంగా ఆర్ ఎస్ కే ఇంచార్జ్ ఉన్న సమయంలో ఆ ప్రాసెసింగ్ కంపెనీ వద్దకు అందిన రైతుల పూర్తి వివరాలలో గ్రామం, మండల వాహనం నెంబరు, క్వాంటిటీ, ఆధార్ నెంబర్, బ్యాంకు ఖాతా వివరాలు సంబంధిత ఫోన్ నంబర్లను ప్రొఫార్మా నందు పూర్తి వివరాలను ప్రాసెసింగ్ కంపెనీల వద్ద పర్యవేక్షణను నియామకం కాబడ్డ ఉద్యాన,వ్యవసాయ, ఏపీఎంలు, ఏపీఓలు నమోదు చేయాలన్నారు. ప్రాసెసింగ్ కంపెనీలు రూ.8లు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రైతులకు ప్రోత్సాహకంగా రూ.4లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాంప్,మండి వ్యాపారస్తులు మాట్లాడుతూ లారీల బడుగుల, కూలీలు రేట్లు ఎక్కువగా ఉన్నాయని దానికి అనుకూలంగా రేటు ఇవ్వాలని కలెక్టర్ దృష్టి తీసుకురాగా మీ సమస్యలన్నింటినీ నోట్ చేసుకోవడం జరిగిందని లారీల బాడుగులు కూలీల రేట్లుకు సంబంధించి అనాలసిస్ చేసిన తర్వాత మీతో చర్చించడం జరుగుతుందని కలెక్టర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీ మార్కెటింగ్ పరమేశ్వర రెడ్డి, ఉద్యాన శాఖ అధికారులు, రాంప్, మండిల వ్యాపారస్తులు పాల్గొన్నారు.



## రక్తదానంపై ఏపీసాక్స్ అవగాహన

**గూడూరు, మేజర్‌న్యూస్:** రక్తదానం చేయడం ద్వార మరొకరికి ప్రాణదానమే కాకుండా ఆరోగ్య పరంగా మంచిదని ప్రాంతీయ వైద్యశాల సూపరెంటెండెంట్ షరీన తెలిపారు. బుధవారం ఉదయం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ నందు, జూన్ 10 నుండి 14 వరకు ఎపిసాక్స్ ఎన్‌హెచ్‌ఎం సంయుక్త ముగా నిర్వహిస్తున్నకార్యక్రమంపై వివరించారు.



కార్యక్రమంలో భాగంగా, రక్తదానం చేయవలసిన వారికి అవగాహనా కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంఓ డాక్టర్. ప్రసూన, బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్. యు.లక్ష్మీనారాయణ నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ కాంతం, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## స్కూటర్లోకి దూరిన నాగుపాము

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** ఓ నాగుపాము ద్విచక్ర వాహనంలోకి దూరి అందరిని భయభ్రాంతులకు గురిచేసింది. స్కూటరిస్ట్ కథనం మేరకు పందిళ్ళపల్లి పంచాయతీ బాల సముద్రంకు చెందిన మునిరత్నం తన సొంత పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లాడు. పనిముగించుకుని తిరిగి ఇంటి కి వెళ్ళేందుకు వాహనం వద్దకు వచ్చాడు.



అయితే అప్పటికే నాగుపాము వాహనంలోకి ప్రవేశించి ఉండడాన్ని గమనించిన అతను కేకలు వేయగా స్థానికులు వచ్చి నాగుపామును అక్కడి నుంచి తరిమేశారు. దీంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

## సుదీర్ఘ సర్వీసు సంతృప్తికరంగా ఉంది

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎటువంటి అవినీతి, అక్రమాలు లేకుండా తన 9 సంవత్సరాల 10 నెలల సర్వీసు ఒకే జిల్లాలో నిర్వహించడం సంతృప్తికరంగా ఉందని చిత్తూరు జిల్లా మాజీ డిప్యూటీ కేన్ కమిషనర్ (డీసీసీ) జాన్ విక్టర్ స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా డీసీసీగా బదిలీ అయిన జాన్ విక్టర్ బుధవారం ఉదయం స్థానిక కేన్ కమిషనర్ కార్యాలయంలో రిలీవ్ అయ్యారు. ఆయన విలేక రులతో మాట్లాడారు. 2015వ సంవత్సరం ఆగస్టు నెలలో తాను తొలిసారిగా చిత్తూరు జిల్లాలో అసిస్టెంట్ కేన్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించి నేటికి 9 సంవత్సరాల 10 నెలలు పూర్తయిందన్నారు.



ఈ క్రమంలో 2019వ సంవత్సరంలో డిప్యూటీ కేన్ కమిషనర్‌గా ఉద్యోగోన్నతి పొందిన తాను జిల్లాలో చెరుకు పంట సాగు విస్తీర్ణాన్ని పెంచడంతో పాటు చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ, శ్రీకాళహస్తిలోని సూరకుంట చక్కర కర్మాగారం, నింద్ర మండలంలోని నెట్టెం చక్కర కర్మాగారాల్లో పనిచేసిన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించడంతో పాటు, చెరుకు రైతుల బకాయిలను సైతం ఇప్పించినట్లు వెల్లడించారు. తన 6 సంవత్సరాల ఎసిసి, మరో మూడు సంవత్సరాల 10 నెలల డిసిసిగా పనిచేసిన సంతృప్తి తనకు బాగా ఉందన్నారు. ఈ విషయంలో చక్కెర కర్మాగారాల కార్మికులు, చెరకు రైతులు అందించిన సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలా ఉండగా బదిలీపై వెళ్తున్న జాన్ విక్టర్‌ను చిత్తూరు జిల్లా నూతన డిసిసి జి.ముత్యాలుతో పాటు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు.



## ఇంటర్ విద్యార్థి అదృశ్యం

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** ఇంటర్ విద్యార్థి అదృశ్యమైన సంఘటన చౌడేపల్లిలో చోటే చేసుకుంది. ఎస్సై నాగేశ్వరరావు కథనం మేరకు మండల కేంద్రమైన చౌడేపల్లి పట్టణంలోని బజారు వీధిలో గల అమర్నాథ్ కుమారుడు అమరావతి విశ్వతేజ తిరుపతిలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ క్రమంలో ఈనెల7న విద్యార్థి ఇంటి నుంచి బయటకు వెళ్ళాడు. ఎంతకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా ప్రయోజనం లేదు. దీంతో విద్యార్థి తండ్రి అమరనాథ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు.

## రహదారి భద్రత నియమాలు తప్పనిసరి



**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి భద్రతనియమాలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వాహనాల నడిపే ప్రతి ఒక్కరూ అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండి మద్యం సేవించకుండా రహదారి భద్రతా నియమాలు పాటించి వాహనాలు నడపాలన్నారు. వాహనదారులంతా రహదారి భద్రతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

## నేడు పుత్తూరులో సంబరాలు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి (ప్రమాణస్వీకారం చేసి) ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గురువారం సంబరాలు జరుపుకోనున్నట్లు పట్టణ పార్టీ అధ్యక్షుడు గాలి జీవరత్నంనాయుడు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. విజయోత్సవ సంబరాలను పుత్తూరు పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉదయం 10.30గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ విజయోత్సవ సంబరాలలో పుత్తూరు మున్సిపాలిటీ రూరల్ మండలాలకు సంబంధించిన అన్ని వార్డుల/పంచాయతీల నుంచి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మండల అభివృధిలో భాగంగా బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేపట్టిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. రేణిగుంట మండలం గాజులమండ్యం విప్పమాన పట్టేడ పంచాయతీలో కోటి 17లక్షల రూపాయల నిధులతో బుదవారం కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేపట్టారు. అనంతరం స్తానిక నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బీటీ రహదారుల నిర్మాణమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గడచిన నెలలోనే శ్రీకాళహస్తి నియోజవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అలాగే తుడా చైర్మన్ తో భేటీ అయ్యి రేణిగుంట పట్టణానికి తుడా వారి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణం పై దృష్టి సారించలేదని గాలికి వదిలేసారు అన్నారు. అలాగే బీటీ రోడ్డు పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రేణిగుంట మండలంలోని అనేక చోట్ల సీసీ రోడ్లు,మురికి కాలువ నిర్మాణంలో పారిశుధ్య పనులు కూడా త్వరలోనే చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు చెర్లోపల్లి సుబ్రమణ్యం రెడ్డి మండల అధ్యక్షుడు ముని చంద్ర రెడ్డి, డి పుష్ప నాదం పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## జిల్లాలో చెరకు అభివృద్ధికి కృషి చేస్తా

### జిల్లా నూతన డిప్యూటీ కేన్ కమిషనర్ ముత్యాలు స్పష్టం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో చెరకు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చిత్తూరు జిల్లా డిప్యూటీ కేన్ కమిషనర్ (డిసిసి)గన్నవరం ముత్యాలు స్పష్టం చేశారు. కృష్ణాజిల్లా ఉయ్యూరు డిప్యూటీ కేన్ కమిషనర్‌గా పని చేస్తూ బదిలీపై చిత్తూరుకు వచ్చిన ఆయన బుధవారం ఉదయం స్థానిక కేన్‌కమిషనర్ కార్యాలయం లో బాధ్యతలు స్వీకరించారు. ముత్యాలు మాట్లాడుతూ గతంలో తాను కృష్ణా జిల్లాలో చెరుకు అభి వృద్ధికి విశేషంగా కృషి చేశానని



అదే విధానాన్ని చిత్తూరు జిల్లాలను అవలంబిస్తానని తెలిపారు. చెరకు సాగువిస్తరణ పెంచడంతో పాటు చెరకు రైతులకు కేంద్ర ప్రభుత్వం అందజేసే మద్దతు ధర, ఇతర ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా చిత్తూరు జిల్లా డిప్యూటీ కేన్ కమిషనర్‌గా పనిచేస్తూ జాన్ విక్టర్ ఇటీవల నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ క్రమంలో విక్టర్‌తో పాటు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది చిత్తూరు జిల్లా డిసీసీగా బాధ్యతలు స్వీకరించిన ముత్యాలును అభినందించారు.

## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు విశేష స్పందన

### 9 స్థాయిల్లో నిర్వహించిన పోటీలకు 300 మంది విద్యార్థులు హాజరు
### డిసెంబర్ నెలాఖరులో జాతీయస్థాయి పోటీలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరం సిబి రోడ్డులో పల్లవి అకాడమీ, స్మార్ట్ కిడ్ ఢిల్లీపబ్లిక్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల కు విశేష స్పందన లభించింది. స్థానిక



టీటీడీ కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన ఈ పోటీలకు దాదాపు 300 మంది పైగా విద్యార్థులు హాజరయ్యారు. సంబంధిత రాష్ట్ర స్థాయి పోటీలకు చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబు సతీమణి, శ్రీ షిరిడి సాయిచారిటబుల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సీకే లావణ్య బాబు, గౌరవ అతిథిగా స్థానిక బృందావన్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ శైలజాకుమారి పాల్గొని ప్రారంభించారు. ఈ క్రమంలో 9 స్థాయిలలో విద్యార్థులకు అబాకస్ పోటీలను నిర్వహించారు. పల్లవి అకాడమీ, కరస్పాండెంట్ పల్లవి మాట్లాడుతూ తమ అకాడమీ నుంచి 25 మంది అబాకస్ విద్యార్థులకు ముఖ్యఅతిథి, గౌరవ అతిథి డాక్టర్ సికె లావణ్యబాబు డాక్టర్ శైలజాకుమారి చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అకాడమీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించక తప్పదు

### నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి



**వాకాడు మేజర్‌న్యూస్:** ప్రభుత్వ వైఫల్యాలు, అక్రమాలు, అరాచకాలను ప్రశ్నిస్తున్న మీడియా గొంతు నొక్కాలని కుట్ర పన్నుతున్న కూటమి ప్రభుత్వం భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించక తప్పదని వైఎస్సార్సీపీ వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం వాకాడులోని తన నివాసంలో ఆయన వాకాడు, కోట, చిట్టమూరు మండలాల వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. రామ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్టును నిరసిస్తున్నామన్నారు. టీవి లైవ్ డెబిట్లో మాటల సందర్భంలో ఓ జర్నలిస్టు మాట్లాడిన మాటలకు కొమ్మినేనిని అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. డెబిట్ జరిగిన అదే రోజు ఆయనచే వివరణ ఇవ్వడం, క్షమాపణ చెప్పడం జరిగిందని, అయినా కక్షసాధింపు చర్యల్లో భాగంగా కూటమి ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందన్నారు. శ్రీనివాసరావుపై సంబంధంలేని ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి హైకోర్టుతో మొట్టికాయలు వేస కోవడం చూస్తే రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగంగా నడుస్తుందని స్పష్టమవుతుందన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం నడవడం లేదని, కేవలం లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ఎటు పోతుందో అర్థం కావడంలేదన్నారు. ఏడాది కాలంగా మహిళలపై పెద్ద ఎత్తున ఆకృత్యాలు జరుగుతున్నా పట్టించుకోని కూటమి ప్రభుత్వం రాజకీయ 'కక్షసాధింపులకు పెద్ద పీటవేస్తుందన్నారు. కొందరు ఉన్నత అదికారులు రాజ్యాంగేతర చర్యలకు పాల్పడుతున్నారని, వారు భవిష్యత్‌లో చాలా ఇబ్బందులు పడక తప్పదని రామ్‌కుమార్ రెడ్డి' హెచ్చరించారు. అలాగే కాకాణిని అక్రమంగా అరెస్టు చేసి పీటీ వారెంటు పేరుతో పలు ఇబ్బందులకు గురి చేయడం అరాచకమ న్నారు. కూటమి ప్రభుత్వం సరి చేసుకోలేని తప్పుల చేసుకుంటూ పోతుందని, వీటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నిక కుట్ర పూరిత చర్యలుకు పాల్పడినా వైఎస్సార్సీపీపై జనాధారణ మరింత పెరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు డిసైడ్ అయ్యారన్నారు. జగనన్న తలపెట్టిన వెన్నుపోటు దినం గ్రాండ్ సక్సెస్ కావడంతో దానిని డైవర్షన్ చేసేందుకు కూటమి నేతలు కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ, భద్రత కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గత జగనన్న ప్రభుత్వంలో మహిళలకు గౌరవంతోపాటు అన్ని రంగాలలో పెద్దపీట వేశారన్నారు. ఎవ్వరు అధైర్య పడొద్దని, పార్టీ అండగా ఉంటుందని నాయకులు, కార్యకర్తలకు రామ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# నేటి నుంచి తిరుపతి జిల్లాలో పాఠశాలలు, హాస్టళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం అమలు

**- బియ్యం పక్కదారి పట్టకుండా క్యూఆర్ కోడ్ అమలు**
**- జిల్లా సంయుక్త కలెక్టర్ శుభం బన్సల్**



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** నేటి నుండి తిరుపతి జిల్లాలో పాఠశాలలు, హాస్టల్లలో మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం ఆర్ అండ్ ఆర్ రకంతో నాణ్యతగా పిల్లలకు మంచి ఆహారాన్ని అందించే గొప్ప కార్యక్రమం చేపడుతున్నామని, బియ్యం క్యూఆర్ కోడ్ తో పక్కదారి పట్టకుండా చర్యలు చేపడుతున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెసి వివరిస్తూ ప్రభుత్వం వారి కేటాయింపుల ప్రకారం తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వ హాస్టల్స్ కు సన్న రకం ఫైన్ వెరైటీ బియ్యము ను (బిపిఎల్ రకం) 25 కేజీల ప్యాకింగ్ చేసి సరఫరా చేయుటకు ఏర్పాటు చేయడమైనదని, జిల్లాలోని 1867 పాఠశాలలకు 7614 ప్యాకెట్లు, ప్రభుత్వ హాస్టళ్లకు 9400 ప్యాకెట్లు తిరుపతిలోని ఇస్కాన్ వారి ద్వారా మధ్యాహ్న భోజన పథకంనకు 3377 ప్యాకెట్లు అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకంనకు 1353 ప్యాకెట్ మొత్తముగా 21744 ప్యాకెట్లు జిల్లాలోని స్కూళ్లకు ప్రభుత్వ హాస్టల్స్‌కు చేరవేయడం జరిగిందనీ తెలిపారు. ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారం బియ్యము పక్కదారి పట్టకుండా ప్రతి ప్యాకెట్ పై క్యూఆర్ కోడ్ పద్ధతిని అమలు చేయడమైనదని, ఏ ఎమ్మెల్‌ఎస్ పాయింట్ నుండి బియ్యం వచ్చిందని ట్రాకింగ్ డిజిటల్ గా చేయగలగొచ్చని తెలిపారు. పాఠశాల వారు కూడా ప్యాకెట్ తనిఖీ చేసుకొని తీసుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈ మంచి కార్యక్రమం చేపట్టడం జరుగుతొందని తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ రబీ సీజన్లలో గత మూడేళ్లలో మొట్ట మొదటి సారిగా 95000 మెట్రిక్ టన్నుల సేకరణ చేయడం జరిగిందనీ అన్నారు. ఈ రకమైన సన్న బియ్యం 8 జిల్లాలకు తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య జిల్లా పుట్టపర్తి నెల్లూరు అనంతపురం జిల్లాలకు సప్లయి చేయగలుగు తున్నామని తెలిపారు. గత 15 రోజుల నుండి ఈ కార్యక్రమం అమలుకు చర్యలు చేపట్టి నేటి నుండి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.

# నేడు తల్లికి వందనం పథకం అమలు

**- టిడిపి రాష్ట్ర అధికారప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్**




**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఎన్నికల మునుపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన సూపర్ సెక్స్ పథకాల అమలులో భాగంగా గురువారం తల్లికి వందనం పథకం అమలు చేయనున్నట్లు టిడిపి రాష్ట్ర అధికారప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్. బుధవారం నగరంలోని స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపు తల్లులకు కానుక గా తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు రేపు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. ఎంత మంది పిల్లలు వెళుతూ ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం చేసుకోవడంతో 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింప చేయడం జరిగిందన్నారు.తల్లికి వందనం పథకం కింద రేపు తల్లుల ఖాతాల్లో రూ. 8,745 కోట్లు జమ చేయనున్న తెలిపారు.



# ద్వారకా నగర్-బీడీ కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంక్ పైప్ లైన్ ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి గ్రామపంచాయతీ పరిధిలో సుమారు మూడు కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. చంద్రగిరి పంచాయతీలు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీడీ కాలనీ మరియు ద్వారకా నగర్ లో ఓవర్ హెడ్ ట్యాంక్ పైప్ లైన్ లకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. చంద్రగిరిలో మరికొన్నిదీర్ఘకాలిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలనిఎమ్మెల్యే కోరారు. అనంతరం చంద్రగిరిలో నిర్మాణంలో ఉన్న గోవింద దామంపనులను కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. గౌస్ బాషా, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాయల్, నాయకులు వి. రమేష్ రెడ్డి, కుమార్ రాజా రెడ్డి,గిరిధర్ రెడ్డి, సక్కూరి ధనుంజయ రెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, డిష్ గోపి నాథ్, కాపు వీధి సునీల్,రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి,తులసి రెడ్డి,ఉగ్రాణంగురునాథ్ రెడ్డి, మునిరత్నం రాయల్, మంగాపురం భాస్కర్, మన్సూర్, రాజారాయల్, టైలర్ శంకర్, కేకే మూర్తి, హుస్సేన్, హరి, బుజ్జి, గ్యాస్ నాగరాజ,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆంబులెన్స్ అధిక వసూళ్ల ఆగడాలను అరికట్టండి

**- ఇన్‌చార్జి సూపరిటెండెంట్ కు తెలుగుదేశం నాయకులు వినతిపత్రం సమర్పణ**



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి ఏరియా ఆస్పత్రి నుంచి పేషంట్లను వివిధ ఆస్పత్రులకు తీసుకెళ్లే ప్రైవేటు ఆంబులెన్స్ వారి ఆగడాలను అరికట్టాలంటూ స్థానిక టీడీపీ నాయకులు ఇన్‌చార్జి సూపరిటెండెంట్ మంజులకు వినతిపత్రం అందించారు. బుధవారం ఆస్పత్రికి వెళ్లిన వారు ప్రైవేటు ఆంబులెన్స్ నిర్వాహకుల కారణంగా పేషంట్లు ఎదుర్కొనే సమస్యలపై వస్తున్న ఫిర్యాదులను సూపరింటెండెంట్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరి ఏరియా ఆస్పత్రి గతంలో కంటే ప్రస్తుతం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. రోగులు కూడా ఆస్పత్రిపై నమ్మకంతో అధికసంఖ్యలో వస్తున్నారన్నారు. ప్రభుత్వం పేషంట్లకు తగిన విధంగా మందులు, వైద్య పరికరాలు సరఫరా చేస్తూ ఎవరికీ ఎలాంటి సమస్య లేకుండా చూస్తోందన్నారు. 24 గంటలు ఆస్పత్రిలో పేదలకు వైద్యసేవలు అందే ఏర్పాటు చేసిందన్నారు. అయితే నగరి ఆస్పత్రి నుంచి ఇతర ఆస్పత్రులకు మెరుగైన వైద్యం నిమిత్తం రెఫర్ చేసే వారిని ఆయా ఆస్పత్రులకు, అలాగే పరిస్థితి విషమించి మరణించిన వారిని వారి స్వగృహాలకు తీసుకెళ్లే ప్రైవేటు ఆంబులెన్స్ వారు బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. బాధితుల అవసరాన్ని ఆసరాగా తీసుకొని వారి వద్ద నుండి అత్యధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తూ అప్పటికే బాధలో ఉన్నవారిని మరింత బాధపడేలా చేస్తున్నారన్నారు. ఈ విషయమై పలువురు మాకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రైవేటు ఆంబులెన్స్ వారి వలన ఏరియా ఆస్పత్రికి కూడా చెడ్డపేరు వస్తోందన్నారు. ఈ విషయాన్ని మీరు తీవ్రంగా పరిగణించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రైవేటు ఆంబులెన్స్ వారిపై చర్యలు చేపట్టడంతో పాటు వారు పేషంట్లకు జవాబుదారిగా ఉండేలా చూడాలన్నారు. ఆంబులెన్స్ వినియోగపు ధరల పట్టికను ఆస్పత్రి వద్ద ఏర్పాటుచేయాలని, ఆస్పత్రి కంటూ ఒక ప్రభుత్వ ఆంబులెన్స్ను ఏర్పాటుచేయాలని కోరారు. దీనిపై సూపరింటెండెంట్ వారికి సమాధానమిస్తూ దురుసుగా ప్రవర్తించే ప్రైవేట్ ఆంబులెన్స్ వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఆస్పత్రికి రెండు ఆంబులెన్స్ ఉన్నా వాటికి ఫ్రీజర్ సౌకర్యం లేదన్నారు. ఈ అంశాన్ని ఇదివరకే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లామని ఆయన సానుకూలంగా స్పందించి ఒక ఫ్రీజర్ ఆంబులెన్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారన్నారు. త్వరలో ఆ ఆంబులెన్స్ పేషంట్లకు అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కార్తికేయన్, మాజీ ఆలయ చైర్మన్ కృష్ణారెడ్డి, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలాజి, జిల్లా అధికార ప్రతినిధి జ్యోతినాయుడు, రూరల్ పార్టీ అధ్యక్షులు జవహర్ రెడ్డి, పట్టణ పార్టీ మాజీ కార్యదర్శి గుణశేఖర్, నాయకులు ఎంవీ శ్రీనివాసులు, మధన్‌కుమార్, రాజీవ్‌నగర్ మణి, లోకనాథం, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బైరాగి వేషంలో దర్శనమిచ్చిన శ్రీ మిట్ట గంగమ్మ



చంద్రగిరి, మేజర్ న్యూస్: చంద్రగిరి లోని శ్రీ మిట్ట గంగమ్మ ఆలయంలో జాతర సందర్భంగా, బుధవారం అమ్మవారికి పంచామృతాభిషేకం గావించి, బైరాగి అలంకరణ లో అమ్మవారిని అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, అర్చకులు సుబ్బు స్వామి, భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. సాయంత్రం బైరాగి వేషం అలంకరణలో చంద్రగిరిపురవీధులలో ఊరేగారు. ఈ కార్యక్రమంలో ఉగ్రాణంసుబ్రహ్మణ్యం రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు కాపు వీధి సునీల్ భక్తులు పాల్గొన్నారు.

# ఆటోనగర్‌ను పరిశుభ్రంగా ఉంచండి : కమిషనర్

**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్:** ఆటోనగర్‌లోని వాహనాలు మరమ్మతులు చేసే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య దుకాణదారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ఆటోనగర్‌లోని వాహనాలు మరమ్మతులు నిర్వహించే ప్రాంతాలను నగరపాలక సంస్థ, ఐలా అధికారులతో కమిషనర్ పరిశీలించారు. పలు చోట్ల ఎక్కడపడితే టైర్లు, వాహనాల విడి భాగాలు పడేసి అపరిశుభ్రంగా ఉండడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధాన ప్రాంతం అయిన ఆటో నగర్ అపరిశుభ్రంగా ఉండకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేసినా, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లోని దుకాణదారులకు అపరాధ రుసుము విధించాలని అధికారులను ఆదేశించారు. చెత్త కాల్చడం వంటివి చేయకుండా చూడాలన్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. స్థానికులు, దుకాణదారుల కోరిక మేరకు డ్రైనేజీ కాలువలు నిర్మాణం, రోడ్ల ఏర్పాటుకు పరిశీలన చేస్తామన్నారు. ఆమె వెంట ఐలా కమిషనర్ రాంబాబు, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, ఏసీపీ బాలాజీ, డిఈలు రమణ,శిల్ప తదితరులు ఉన్నారు.



# ముఖ్యమంత్రిపై అభిమానాన్ని చాటుకున్న వాసు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధి లోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఐ-టీడీపీ నేత వాసు సీఎం చంద్రబాబు పై తన అభిమానాన్ని చాటుకున్నారు. తన చేతిపై చంద్రబాబు టాటూ వేసుకున్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రాణం ఉన్నంతవరకు టీడీపీలోనే ఉంటానని వాసు ఈ సందర్భంగా చెప్పారు.



# ఏడాది కూటమి పాలనలో సంక్షేమం అభివృద్ధి

- రాష్ట్రం విధ్వంసం నుంచి అభివృద్ధి వైపు నడుస్తోంది
- విజన్ కలిగిన నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రం ముందుకు వెళ్తోంది
- హామీలన్నీ అమలు చేస్తున్నాం
- ఏడాది పాలనపై ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే చరిత్రలో నిలిచిపో యేలా.. హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధితో ముందుకు సాగుతోందని, విజన్ కలిగిన నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి పథంలో నడుస్తున్నట్లు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గురువారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో బుధవారం ఎమ్మెల్యే మాట్లాడారు. ఐదేళ్ల వైకాపా విధ్వంసకర పాలన నుంచి మంచిని కోరుతూ కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు గొప్ప విజయాన్ని అందించారని.. రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలను మొదటి ఏడాదిలోని చాలా వరకు అమలు చేశామన్నారు. మొదటి నెలలోనే పింఛన్లను పెంచి ఇవ్వడంతో పాటు, అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం, మెగా డీఎస్సీ ప్రకటన, ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడం, చెత్త పన్ను రద్దు చేయడం జరిగిందన్నారు. ఉచిత ఇసుక విధానం, దీపం.2.0 పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఒకటి రెండు రోజుల్లో తల్లికి వందనం అమలు చేయడంతో పాటు.. అన్నదాత సుఖీభవ నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఇదివరకే ప్రకటించారని చెప్పారు. గత వైకాపా పాలనలో గుంతలమైన రహదారులను బాగు చేసేందుకు ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే రూ.1,200 కోట్లు వ్యయం చేసి ఇరవై వేల కిలోమీటర్లు బాగు చేసిందన్నారు. గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయని.. వైకాపా ఐదేళ్లలో చేసిన అభివృద్ధి కంటే కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ఎక్కువగా చేసిందన్నారు. చిత్తూరు నియోజకవర్గానికి సంబంధించి మొదటి ఏడాదిలో రూ.55 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా అవసరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. చిత్తూరు నియోజకవర్గంలో యూనివర్సిటీ స్థాపన, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం, అడవిపల్లె రిజర్వాయర్ నుండి చిత్తూరు నగరానికి నీటిని తేవడం వంటి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. రానున్న నాలుగేళ్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లి, ప్రజలకు మంచి పాలన అందిస్తామన్నారు.



## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు స్వాగతం పలికిన డాక్టర్ పి.సి. రాయులు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి కి అధికారిక పర్యటనకు విచ్చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ విమానాశ్రయ సలహా కమిటీ సభ్యుడు డాక్టర్ పి.సి. రాయులు బుధవారం తిరుపతి విమానాశ్రయంలో మర్యాద పూర్వకగా స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు స్వాగతం పలికిన ప్రేమ్ రెడ్డి



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బుధవారం తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన ఆయనకు బీజేపీ రేణిగుంట మండల అధ్యక్షుడు పూజారి ప్రేమ్ రెడ్డి సామంచి శ్రీనివాసులు దుశలువతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో గుత్తివారిపల్లి కూటమి నాయకులు మునస్వామి నాయుడు పద్మనాభం మల్లవరం చిన్నారెడ్డి లోకేష్, కార్తీక్, నికెల్, వినయ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## సి సి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:** మండలంలోని సి రామాపురం పంచాయతీలో కోదండ రామాపురం గ్రామానికి రూ.10 లక్షల సిసి రోడ్డును ఎమ్మెల్యే నాని బుధవారం ప్రారంభించారు. అనంతరం ఎం ఎల్ ఎ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వానికి అభివృద్ధి ముఖ్యమన్నారు . ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. కోదండ రామాపురం గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, చినబాబు ,ఉమాపతి నాయుడు కేశవలునాయుడు, నరసింహారెడ్డి ముని రామిరెడ్డి, హరిప్రసాద్ కోరా హరి నాయుడు, మాజీ ఎంపీటీసీ మునిశేఖర్, సర్పంచ్ తిపాసి,ఎమ్మార్వో వెంకటరమణ, ఎంపీడీవో ఇందిర, పంచాయతీరాజ్ అధికారులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు స్వాగతం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి వికసిత భారతదేశం అమృత కాలం సేవ సుపరిపాలన పేదలు సంక్షేమానికి 11 సంవత్సరాలు ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తిరుపతి పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పాలన సమావేశంలో బండి సంజయ్ కుమార్ ని తిరుపతి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప శాలువతో సత్కరించారు, అనంతరం బిజెపి ముఖ్య నాయకులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.



## నాలుగు ప్రతిభా అవార్డులు అందుకున్న ఎస్పీడబ్ల్యూజేసీ విద్యార్థినులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని"షైనింగ్ స్టార్స్"పేరుతో నిర్వహించిన ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో స్థానిక శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులకు అవార్డులు దక్కాయి. సోమవారం స్థానిక మహతి ఆడిటోరియంలో నిర్వహించిన ఈ ప్రతిభ అవార్డుల కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి, తిరుపతి జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగానే సత్యప్రసాద్ చేతులమీదుగా నలుగురు విద్యార్థులు షైనింగ్ స్టార్స్ అవార్డులతో పాటు 20 వేల రూపాయల చెక్కు ప్రశంసా పత్రాలను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం కళాశాల నందు టీటీడీ విద్యాశాఖాధికారి వెంకట సునీల్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.భువనేశ్వరి,ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సరస్వతి, అడ్మిషన్స్ సంచాలకులు ఉదయ్,హాస్టల్ వార్డెన్ డాక్టర్ స్నేహలత, విద్యార్థి సమ్మఖ్య సభ్యురాలు డాక్టర్ జయమ్మ, సూపరింటెండెంట్ సుశీల అలాగే అధ్యాపకులు అందరూ కలిసి విద్యార్థినిలను అభినందించారు. గత నెలలో విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో గంగా మానస (సీఈసీ) 977 మార్కులు, మలిశెట్టి నందలక్ష్మి (హెచ్ఇసి) 944 మార్కులు, కొత్తపల్లి ఇందుప్రియ (హెచ్ఇసి) 936, తణుకు పద్మిత (బైపిసి) 855 మార్కులు సాధించి, ఈ షైనింగ్ స్టార్స్ అవార్డును అందుకోవడం జరిగింది.



## గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే నెలవల

**ఓజిలి,మేజర్ న్యూస్:** గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అభివృద్ధి కి సీఎం చంద్రబాబు కృషి చేస్తుంటే అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ నాయకులు కుట్రలు పన్నుతున్నారని నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047తో ముందుకు సాగుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బట్ల కనుపూరు గ్రామం వద్ద 8.30 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన బిటి రోడ్డును అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడాది పాలనలో నియోజకవర్గం లో రూ.27 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టం జరిగిందన్నారు. నియోజక వర్గం ను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదుర్కోవడం జరిగిందని అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామాల్లో కనీస మౌలిక వసతులైన రోడ్లను అభివృద్ధి చేస్తున్నారని తెలియజేశారు. సూళ్లూరు ఎట నియోజకవర్గం లో ఏడాది పాలనలో సుమారు 27.56 కోట్ల రూపాయలతో అన్ని మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టితే సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని నేడు అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పిన వారిలో ఇంకా మార్పు రాలేదన్నారు. అనంతరం రైతులకు విత్తనాలను ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, అధికారులు, నాయకులు అందజేశారు.



### గత వైసీపీ ప్రభుత్వం తట్ట మట్టి పోసిన దాఖలాలు లేవు : మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

గత వైసీపీ ప్రభుత్వం తట్ట మట్టి పోసిన దాఖలాలు లేవని మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం రా గానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ము ఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, సూళ్లూరుపేట టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం. మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు. పంచాయతీరాజ్ డీఈ రమణయ్య, డిప్యూటీ తాహశీల్దార్ మధుసూదన్, పార్టీ సీనియర్ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, రవీంద్రారెడ్డి, డాక్టర్ దార అంకయ్య, దాసరి నిరంజన్, ముసునూరు శ్రీనివాసులు, ధనుంజయ రెడ్డి, ఈశ్వర్ రాజు, మల్లికార్జున్ రెడ్డి, ఫ్రాంక్లిన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి సచివాలయంలో విత్తనాలు పంపిణీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులకు ప్రభుత్వం అందించే వేరుశనగ విత్తనాలను బుధవారం పంపిణీ చేశారు. రైతులుకు వ్యవసాయ శాఖ సిబ్బంది విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మొండి వెంగనపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు పోటుగారి తిరుమలయ్య, బ్రాహ్మణపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది దయాకర్, సుబ్రహ్మణ్యం, శాంతమ్మ, రైతులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవకు ఈకేవైసీ తప్పనిసరి

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకానికి ప్రతి రైతు ఈకేవైసి తప్పనిసరిగా చేసుకోవాలని పెద్దపంజాణి మండల వ్యవసాయ అధికారి రాఖీబా తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతు సేవ కేంద్రాల పరిధిలో వెరిఫికేషన్ పూర్తి అయిందని వెరిఫికేషన్ పూర్తి అయ్యాక తుది జాబితా రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉందన్నారు. తుది జాబితాలో పేర్లు ఉన్న ప్రతి రైతు విధిగా తమ భూమి ఉన్న రైతు సేవ కేంద్రాలకు వెళ్లి తప్పకుండా వేలి ముద్ర వేసి ఈకేవైసి పూర్తి చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈకేవైసీ పూర్తి చేసిన వారికి మాత్రమే అన్నదాత సుఖీభవ నగదు జమ చేయడం జరుగుతుందని చాలా మంది రైతులు ఎపిఎఫ్ ఆర్ (రైతు ఐడి లు) చేసుకోలేదని విధిగా తమ భూమి గల పరిధిలోని రైతు సేవ కేంద్రాలకు వెళ్లి తప్పకుండా రైతు ఐడి మరియు అన్నదాత సుఖీభవ కు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని ఆమె కోరారు.

## యోగాంధ్ర ఉత్సవాలు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నెలరోజుల యోగాంధ్ర ఉత్సవాలలో భాగంగా శ్రీ శ్రీ పరమాంస యోగానంద విద్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ విద్యార్థులకు యోగ అనేది మన దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకుంటే మన ఆరోగ్యం, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చు అని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులచే విద్యాలయం వైస్ ప్రిన్సిపల్ శ్రీ పార్థీవులు యోగాసనాలను వేయించి వారిలో ఎంతో ఉత్సాహాన్ని నింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతంచేసారూ.

## అన్నదాత సుఖీభవ నగదు జమ కావాలంటే రైతు సేవా కేంద్రంలో ఈ కేవైసీ చేసుకోవాలి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న రైతులు అన్నదాత సుఖీభవ నగదు మీ ఖాతాల్లో జమ అవ్వాలంటే ఖచ్చితంగా తప్పనిసరిగా రైతులు తమ రైతు సేవ కేంద్రాలకు మీ ఆధార్ కార్డు తో వెళ్లి ఈ–కెవైసి చేపించుకోవాలి, వ్యవసాయ శాఖ అధికారి హేమలత అన్నారు. లేదంటే అన్నదాత సుఖీభవ డబ్బులు పడవు. కేవలం 3 రోజులు గడువు మాత్రం ఉన్నది, తొందరగా ఈ– కేవైసీ చెపిచుకోండి, మండల వ్యవసాయ అధికారిణి తెలిపారు.

## మండలంలో ఉన్న హాస్టల్లో మలాథిస్ప్రే

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కత్తిరిపల్లి పరిధిలో ఉన్నటువంటి ఐదు హాస్టల్స్ నందు బుధవారం సబ్ యూనిట్ ఆఫీసర్ మోహన్ బాబు ఆధ్వర్యంలో వైద్యాధి టకారి భువనేశ్వరి ప్రతి హాస్టల్లోనూ మేలాథిన్ స్ప్రేయింగ్ నిర్వహిం చడమైనది. ఈ కార్యక్రమానికి సబ్ యూనిట్ ఆఫీసర్ మోహన్ బాబు అలాగే హెల్త్ సూపర్వైజర్ త్యాగు, ఎమ్మెల్ హెచ్ పిలు కవిత, హెల్త్ అసిస్టెంట్ అంబరీష్ రాజు, రామ్మోహన్, ఏ.ఎన్.ఎం శిరీష, సుమతి ఆశా వర్కర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## రేపు సింగిరిగుంటలో విజయ వినాయక గణపతి కళ్యాణోత్సవం



**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని ఆమెని గుంట పంచాయతీ సింగిరిగుంటలో ఈనెల 13న విజయ గణపతి కళ్యాణోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ కళ్యాణోత్సవంలో ఉదయాన్నే కలిసస్థాపన, పంచ కలశ స్థాపన, పుణ్యాహవచనం వాస్తు పూజ, నవగ్రహారాధన, అష్ట దిక్పాలక పూజ, ప్రధాన మహాగణపతి హెూమం, నవగ్రహ హెూమం, శాంతి హెూమము, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. అనంతరం అభిజిత్ లగ్నం నందు సిద్ధి బుద్ధి సమేత విజయ వినాయక స్వామికి కళ్యాణం మహా వైభవంగా జరపబడునని నిర్వాహకులు పేర్కొన్నారు, అంతే కాకుండా మధ్యాహ్నం సమయంలో మహా మంగళ హారతి పంచ హారతులు తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందన్నారు. సాయంత్రం నుంచి సిద్ధి బుద్ధి సమేత విజయ వినాయక స్వామిని అత్యంత వైభవంగా అలంకరించి పుష్ప పల్లకిలో సింగిరిగుంట గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహిస్తారు అన్నారు. భక్తులు అందరూ పాల్గొని స్వామివారి సేవకు పాత్రులు కాగలరని వారు కోరారు.

# ఎర్రచందనం ముద్దాయిపై పీడీ యాక్ట్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న తమిళనాడుకు చెందిన అజిత్ బాబు ఎలియాస్ అజిత్ పై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ అములులో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ అధ్వర్యంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా, నమోదైన కేసులను నిరూపించే విధంగా దర్యాప్తు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గత ఐదేళ్లుగా 10 కంటే ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న అజిత్ బాబు ఎలియాస్ అజిత్ (22)పై పీడీ యాక్ట్ అమలుకు టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ , అతనిపై పీడీ యాక్ట్ అమ లుకు ఉత్తర్వులు జారీచేశారు. ఈ వ్యక్తి ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. పీడీ యాక్ట్ అమలులో భాగంగా నిందితుడిని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ హెచ్చరించారు. ఎర్రచందనం కేసుల్లో ఇప్పటికే అనేక మందికి శిక్షలు పడ్డాయని గుర్తు చేశారు. యువత ఎర్రచందనం అక్రమ రవాణాకు ప్రయత్నించి వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు. స్మగ్లర్లకు శిక్ష పడటంతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేసుకో పడతాయని తెలియజేసారు.

## గంగమ్మ సేవలో సీకే సాయిక్రిష్ణా రెడ్డి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని పెద్దిశెట్టి పల్లి గ్రామం నందు బుధవారం నిర్వహించిన గంగమ్మ జాతరలో మాజీ ఎమ్మెల్యే సీ కే.బాబు తనయుడు యువనేత సీకే.సాయి క్రిష్ణా రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా వుండాలని అదేవిదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్రరాష్ట్రానికి సుపరి పాలన అందించే శక్తిని ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

## వైభవంగా ముగిసిన గంగ జాతర



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ విజయ మాంబాపురం గ్రామంలో వెలసిన గ్రామదేవత గంగ జాతర బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో అమ్మవారిని ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గంగ జాతర సందర్భంగా యువకులు వివిధ వేషాలతో ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. గ్రామం చుట్టూ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.

# క్రీడలకు బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించండి

**-టీటీడీ ఈవోకు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈ ఏడాది మార్చిలో జరిగిన టిటిడి ఉద్యోగుల వార్షిక క్రీడలకు సంబంధించిన బహుమతి ప్రథమత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు,టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్ డైరెక్టర్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ టీటీడీ ఈవో శ్యామలరావుకు బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. టిటిడి ఉద్యోగులకు ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది మార్చి ఒకటి నుండి 19వ తేదీ వరకు వార్షిక క్రీడలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్రీడలలో 2500 మంది ఉద్యోగులు పాల్గొనగా,1200 మంది విజేతలుగా నిలవడం జరిగిందన్నారు.ఏడాది మొత్తం తీవ్ర ఒత్తిడితో విధులు నిర్వహించే ఉద్యోగులకు ఈ క్రీడల వలన ఆరోగ్యం, ఇమ్యూనిటీ,మానసిక ఉల్లాసం,దృఢత్వంతో పాటు మనోధైర్యాన్ని కలిగిస్తుంది అన్నారు. 2024 వరకు క్రీడలు ముగింపు అయిన మరుసటిరోజే బహుమతులు ప్రధానం చేయడం క్రమం తప్పకుండా జరుగుతోందన్నారు. అయితే ఈ ఏడాది 2025 లో మాత్రం మూడు నెలలు పూర్తవుతున్న ఇప్పటివరకు బహుమతుల ప్రధానోత్సవం జరగకపోవడం బాధాకరమన్నారు. కావున వీలైనంత త్వరగా 2025 వార్షిక క్రీడలకు సంబంధించి బహుమతి ప్రధానోత్సవం నిర్వహించాలని ఉద్యోగుల తరఫున, అలాగే ఉద్యోగ సంఘాల నాయకుల తరఫున కిరణ్ ఈఓకు విజ్ఞప్తి చేశారు.



## జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**- ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** జర్నలిస్టుల డిమాండ్ డే సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల నియోజకవర్గ జిల్లా కేంద్రాలలో స్థానిక తహసీల్దారులు ,ఆర్డీవోలకు ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు వినతి పత్రాలు అందజేశారు. జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో ఆర్డీవో శ్రీనివాసులు కి ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు కవరకుంట్ల జయరాజ్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు బి.ప్రకాష్, ఏపీ బీజేఏ జిల్లా అధ్యక్షులు చల్లా జయ చంద్ర, చిత్తూరు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కేశవులు, బాలసుబ్రమణ్యం కోశాధికారి కృపానందరెడ్డి సంఘం సభ్యులు యాదవేందర్ రెడ్డి ఉమాశంకర్, మురళీకృష్ణ నాగరాజు, కుబేన్ద్రన్, మంజునాథ్, సత్యం ప్రసాద్, సురేందర్ రెడ్డి, విజయ్, ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## "ఉపాదే"లక్ష్యంగా..తక్కువ ఫీజుతో కంప్యూటర్ శిక్షణ

**-వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎం.నాగార్జున**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వేమన విజ్ఞాన కేంద్రం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా "ఉపాదే" లక్ష్యంగా అతి తక్కువ ఫీజుతో ఏసీ ల్యాబ్ నందు యువతకు కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు"వేమన విజ్ఞాన కేంద్రం"కార్యదర్శి మల్లారపు నాగార్జున మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఇందులో ఎమ్మెస్ ఆఫీస్ బేసిక్ కంప్యూటర్స్ డిసిఎ, పిజి డిసిఎ, టాలీ, సి, సి ప్లస్ ప్లస్, పైతాన్, జావా, ఏఐ(ఆన్లైన్) పవర్ బిఎల్, ఆటో క్యాడ్, డిటిపి తదితర కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు.క్లాసులు ఈ నెల (జూన్) 12వ తేదీ గురువారం నుండి ప్రారంభమవుతాయన్నారు.సీట్లు పరిమితంగా ఉన్నాయని ఆసక్తి గలవారు వెంటనే తమ పేరును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.కంప్యూటర్ కోర్సులో చేరాలనుకునే వారు 9985786146/8985080370 నెంబర్లను సంప్రదించాలని మల్లారపు నాగార్జున పిలుపునిచ్చారు.

## విద్య వ్యాపారం కాదు



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థల బరి నుండి విద్యార్థులను విద్యార్థులు తల్లిదండ్రులను కాపాడాలని శ్రీకాళహస్తి ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్. ప్రైవేట్ విద్యాసంస్థల్లో లక్షలాది రూపాయలు ఫీజులను వసూలు చేస్తూ తల్లిదండ్రులు యొక్క రక్తాన్ని పిలుస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ ఏవైతే ఉన్నాయో తక్షణమే ఫీజులను తగ్గించి పేద విద్యార్థులకు అందుబాటు ధరలో ఏర్పాటు చేయాలని కోరారు. యూనిఫాంలో పేర్లతో పుస్తకాలు పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు దీన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. శ్రీకాళహస్తీ ఎంఈఓ బాలయ్యకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు శివ, తేజ, సంతోష్, అభి, వేణు తదితరులు పాల్గొన్నారు.



## దీర్ఘకాంగా ఉన్న ఆస్తి తగాదా పరిష్కారం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఒకే కుటుంబంలో దీర్ఘకాలంగా నెలకొన్న ఆస్తి తగాదాలను మండల తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఎంతో ఓర్పుగా, నేర్పుగా, చాకచక్యంగా పరిష్కరించారు. వివరాలిలా ఉన్నాయి. చిత్తూరు నగరం 8 వార్డు వెంగళరావు కాలనీకి చెందిన రఘు, సుగుణమ్మకు హరీష్, కరుణ్ కుమార్ అనే ఇద్దరు కుమారులు, అనురాధ, రేఖ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ క్రమంలో సుగుణమ్మ తన ఇద్దరు కుమారులకు చెందిన ఆస్తి అంతటిని తన మూడోవ కుమార్తె రేఖకు కట్ట పెట్టేందుకు పావులు కలిపింది. దీంతో బాధితులు న్యాయం కోసం చిత్తూరు తహసిల్దార్‌ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి వెంగళరావు కాలనికి చెందిన రఘు, సుగుణమ్మ కుటుంబ సభ్యులందరినీ పిలిపించి సుగుణమ్మ మందలించడంతో పాటు, ఆస్తి తాగాలను సామరస్యంగా పరిష్కరించారు. ఆస్తిని అందరూ సమానంగా పంచుకోవాలని తీర్పు ఇచ్చారు. దీంతో దీర్ఘకాలంగా వారి కుటుంబంలో నెలకొన్న సమస్యకు పరిష్కారం దొరికినట్లయింది. ఇదిలా ఉండగా సమస్యను చాకచక్యంగా పరిష్కరించిన చిత్తూరు తహసిల్దార్ కు రఘు, సుగుణమ్మ కుమారులు, కుమార్తెలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తారు రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పూర్తయిన తారు రోడ్డులు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. శ్రీకాళహస్తి కాసారం వరకు తారు రోడ్డు ప్రారంభోత్సం జరిగింది. రేణిగుంట మండలం సూరప్ప కేసం వద్ద 1.13 కోట్లతో వేసిన రోడ్డును ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## వైభవంగా ముగిసిన గంగ జాతర

**కార్వేటినగరం మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం డి ఎం పురం పంచాయతీ దళితవాడలో వెలసిన గ్రామదేవత గంగ జాతర బుధవారం ఘనంగా నిర్వహించారు. మంగళ వారం అర్ధరాత్రి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పురవీధుల్లో అమ్మవారిని ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గంగ జాతర సందర్భంగా యువకులు వివిధ వేషాలతో ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. గ్రామం చుట్టూ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం అమ్మవారిని నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

## అభివృద్ధి పథంలో ఎన్డీఏ ప్రభుత్వం

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారంలోకి వచ్చి ఒక్క సంవత్సరం కాలం పూర్తవుతున్న సందర్భంగా కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామినీ తెలుగుదేశం పార్టీ నేత రెడ్డివారి గురవారెడ్డి దర్శించుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి జరగాలని ఆ యొక్క దేవదేవుడు కల్పించాలని పోరా అని తెలిపారు. రాష్ట్రం పురోభివృద్ధి నాయకత్వంలో జరగాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వెంకటేశ్వర స్వామి ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి. మాజీ జిల్లా యువత ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు. మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు మురుగన్. పార్లమెంటు ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కే కె రమణ. మండల్ బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య. తులసి కుమార్. ఉదయ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.



## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ



**తడ, మేజర్ న్యూస్:** మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల కు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు బ్యాగులు, యూనిఫామ్ విద్యార్థికిట్లను మండలంలోని అన్ని పాఠశాలలకు మంగళవారం సరఫరా చేయడం జరిగినది. బుధవారం నుంచి కిట్లను విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా గతంలో బియ్యం బదులుగా సన్నబియ్యాన్ని మధ్యాహ్న భోజన పథకంలో వండి వడ్డించాలని ఉన్నతాధికారులు తెలియజేశారని, 2025-26 విద్యా సంవత్సరంలో బియ్యం నేరుగా పాఠశాలల వద్దకే చేర్చబడతాయని ఎంఈఓ మల్లికార్జునరావు తెలియజేశారు. బుధవారం తప్పనిసరిగా పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు అందజేయాల్సిందిగా అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

## గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు భూసేకరణకు ప్రజాభిప్రాయ సేకరణ

**శాంతిపురం మేజర్ న్యూస్ :** మండలంలోని 30- సొన్నే గాని పల్లి,దండి కుప్పం, అమ్మవారిపేట రెవెన్యూ గ్రామాల పరిధిలోని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు భూసేకరణకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు బుధవారం మండల తహశీల్దారు జి.శివయ్య పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా కలెక్టర్,జిల్లా సంయుక్త కలెక్టర్,కడా కుప్పం ప్రాజెక్టు డైరెక్టర్,రెవెన్యూ డివిజనల్ అధికారి, కుప్పం,మరియు ఎయిర్ పోర్టు భూ సేకరణ అధికారుల సమక్షంలో స్థానిక మండల సచివాలయం ఆవరణలో గురువారం ఉదయం 10 గంటలకు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు భూసేకరణకు ప్రజాభిప్రాయ సమావేశం జరుగుతుందన్నారు.కావున 30-సొన్నేగానిపల్లి,దండి కుప్పం,అమ్మవారిపేట రెవెన్యూ గ్రామాల ప్రజలు ఈ సమావేశానికి హాజరై మీ యొక్క అభిప్రాయాలను అధికారులకు తెలుపవచ్చని తెలియజేశారు.



## తిరుపతి జిల్లా రవాణా శాఖ కార్యాలయం పరిపాలనా అధికారిగా టి, విజయ కుమార్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** 2025 బదిలీల ప్రక్రియలో భాగంగా మదనపల్లి లో పనిచేస్తున్న టి,విజయ కుమార్ ను పరిపాలన అధికారిగా తిరుపతి జిల్లా రవాణా శాఖాధికారి కార్యాలయంనకు బదిలీ పై బుధవారం వచ్చారు తిరుపతి లో పనిచేస్తున్న ఎమ్. శ్రీనివాసులు పరిపాలన అధికారి, తిరుపతి జిల్లా రవాణా శాఖాధికారి కార్యాలయం నుండి మదనపల్లి ప్రాంతీయ రవాణా శాఖాధికారి కార్యాలయంనకు బదిలీ పై వెళ్తున్నారు. టి విజయ కుమార్, పరిపాలన అధికారి ని స్వాగతిస్తూ, ఎమ్ శ్రీనివాసులు, పరిపాలన అధికారి కి వీడ్కోలు పలికే కార్యక్రమములో బి. కృష్ణ వేణి, సహాయక సంయుక్త రవాణా కమిషనర్ తిరుపతి , కె. మురళి మోహన్, జిల్లా రవాణా శాఖాధికారి జిల్లా కార్యాలయ సిబ్బంది ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ కార్మికులకు జీతాలు పెంచాలి

**పలమనేరు మేజర్‌న్యూస్:** ఔట్సోర్సింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ 34 రోజులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించని కారణంగా రాష్ట్రంలోని అన్ని యూనియన్లు ఐక్య కార్యచరణ కమిటీగా ఏర్పడి ఈ నోటీసులు 14 రోజుల తర్వాత, ఈ నెల 22 తేదీ నుండి సమ్మె చేపట్టడం జరుగుతుందన్నారు. సమ్మె కారణంగా రాష్ట్రంలోని ప్రజలకు అసౌకర్యం కలిగితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ప్రధాన డిమాండ్లు : మున్సిపల్ లో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ విభాగం ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ టెక్నికల్ జీతం నెలకు29,200, నాన్ టెక్నికల్ జీతం నెలకు 24,500 అమలు అయ్యే విధంగా ఉత్తరువు ఇవ్వాలి. లేదా అన్ని నగరపాలక సంస్థల్లో పురపాలక సంఘ విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు డ్రైనేజీ కార్మికులకు, చెత్త తరలించే డ్రైవర్లకు గత ప్రభుత్వం



ఏదైతే రూ .6వేలు జీతం పెండింగ్లో అదేవిధంగా రూ.6.వేలు ఇప్పుడున్న జీతం మీద పెంచి ఇంజనీరింగ్ ఉద్యోగులకు కూడా ఇవ్వాలి. మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఔట్సోర్సింగ్ కార్మికులకు మినీ టైం స్కేల్ వర్తింపచేయాలి. ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ రిటైర్డ్ అయిన కార్మికులకు రూ.10 లక్షలు ఇవ్వాలి. కారుణ్య నియామకాలు అమలయ్యే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలి. రిటైర్డ్ అయిన కార్మికులకు గ్రాటిటీ ఇచ్చే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో రాజా, ప్రసాద్, అనుభ, శ్రీనివాసులు, జాన్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఖాయం హరినాథ్ రెడ్డి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను బిజెపి జిల్లా కార్యదర్శి ఖాయం హరినాథ్ రెడ్డి బుధవారం తిరుపతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. దేశ రక్షణలో ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటాలని వారికి మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ బలోపేతానికి చేయవలసిన కృషిపై సుదీర్ఘ చర్చ



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ ఐ-టిడిపి అధ్యక్షులు యాచేంద్రనాయుడు, బుధవారం నాగలాపురంలో ఐ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ సంతోష్ నాయుడు, మండల ఐటిడిపి అధ్యక్షులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ ఐటిడిపీ ప్రతినిధుల అభిప్రాయాలతో ఏకీభవిస్తూ,బలోపేతానికి చేయవలసిన కృషి పట్ల సుదీర్ఘచర్చ జరుపడం జరిగిందన్నారు.తెలుగుదేశం పార్టీ హయాంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో కీలకపాత్ర పోషించాలని పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండలాల ఐటిడిపి అధ్యక్షులు హేమంత్, ప్రేమ్,కుమార్, రమేష్,వెంకటేష్, పృధ్వి, వినీత, వేణు పాల్గొన్నారు.

## చిరుత దాడిలో దూడ మృతి

**చౌడేపల్లిరూరల్ మేజర్‌న్యూస్:** చిరుత దాడిలో దూడ మృతి చెందిన సంఘటన బుధవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది. చౌడేపల్లి పరిధిలోని గోసల గురప్పల్లికి చెందిన కుమార్ అతని కుటుంబంతో సమీపంలోని అంకాలమ్మ కొండ వద్ద కాపురం ఉంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి వర్షం కురవయడంతో పశువులను పాకలో కట్టేసి గోసలకూరపల్లికి వచ్చేశారు. తెల్లవారి వెళ్లి చూడగా ఓ దూడను చిరుత చంపి తినేసి వెళ్లిపోయింది. ఈ మేరకు ఫారెస్ట్ అధికారిని ఇంద్రాణి పంచనామా చేయగా, పశు వైద్యాధికారి పవన్ పోస్టుమార్టం నిర్వహించి, దూడను ఖననం చేశారు. చుట్టుప్రక్కల ప్రాంతాల్లో గల రైతులందరూ చిరుత పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారిని ఇంద్రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రభాకర్ పాల్గొన్నారు.



## కిషోర్ వికాసం - వేసవి శిక్షణ ముగింపు

**పూతలపట్టు మేజర్‌న్యూస్:** మండలంలోని పి కొత్తకోట గ్రామపంచాయతీ సచివాలయంలో వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా విడిసి డబ్ల్యూ ప్రాజెక్ట్ అధికారి వెంకటేశ్వరి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిగితే ఎదురయ్యే పరిణామాలపై కిషోరి బాల బాలికల కు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను కిరేకిస్తామని బాలికల చేత ప్రమాణం చేయించారు. పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన బాలికలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరి, డిసిపిఓ సుబ్రహ్మణ్యం, సిడిపిఓ నిర్మల, ఆయుర్వేద డాక్టర్ నిర్మల, సూపర్వైజర్ భారతి, సర్పంచ్ పద్మజారాణి, పంచాయితీ కార్యదర్శి ఢిల్లీ బాబు, మహిళా పోలీస్ రాధిక, ఏఎన్ఎం రేవతి, అంగన్వాడి, ఆశ వర్కర్స్ సిబ్బంది, తల్లిదండ్రులు కిషోరి బాలికలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి ఇలాఖాలో ప్రైవేటు బడుల్లో..దోపిడి షురూ..!

(మొదటిపేజీ తరువాయి)



అరికట్టాలంటే ముందుగా జిల్లా విద్యాశాఖను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని విద్యార్థి సంఘాల నాయకులు అంటున్నారు. అక్కడినుంచే మార్పు రావాలని అప్పుడే పేదవారికి కూడా మెరుగైన విద్య లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది. విద్యను వ్యాపారంగా మార్చుకున్న ప్రైవేటు విద్యాసంస్థలు 2025-26 విద్యా వ్యాపారాన్ని యథేచ్ఛగా సాగిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలను గాలికి వదిలిన ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టానుసారం వ్యవహరిస్తూ అడ్మిషన్ ఫీజులు, పుస్తకాలు, అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నాయి. కుప్పం పట్టణ పరిధిలో పదుల సంఖ్యలో ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే అడ్మిషన్ల పేరుతో ఇంటింటా ప్రచారం చేస్తూ తమ కళాశాలల్లో చేర్పించాలంటూ ఊదరగొడుతు న్నాయి. ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ విద్యా వ్యవస్థను హేళన చేస్తూ తమ పాఠశాలలోనే అధ్యాధునిక విద్య అందుతుందంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ అందినంత దోచుకునే ప్రయత్నాల్లో తమ పాఠశాలలో విద్యాబుద్ధులు చెప్పే ఉపాధ్యాయులను టీములుగా ఏర్పాటు చేసి పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత ప్రచారంచేస్తున్నారు.

**నిబంధనలు పాతర...** ప్రతి ప్రైవేటు విద్యాసంస్థ ముందు తాము వసూలు చేసే ఫీజుల వివరాలు, రవాణా చార్జీలు డిస్ ప్లే బోర్డులో పెట్టాల్సి ఉంటుంది. కుప్పం పట్టణ పరిధిలో ఏ ప్రైవేటు విద్యా సంస్థ ముందు ఇలాంటి బోర్డులేవి కనిపించవు. నిబంధనల మేరకు ఉపాధ్యాయులకు జీతాల చెల్లింపులు ఉండవు. ఏ ప్రైవేట్ విద్యాసంస్థ తమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల కు నెలకు రూ.15 వేలకు మించి జీతాలు ఇవ్వడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వేలు, లక్షల రూపా యల్లో ఫీజులు వసూలు చేసే విద్యా సంస్థలు తమ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు మాత్రం తక్కువ జీతాలు ఇస్తూ వెట్టిచాకిరీ చేయించు కుంటున్నాయి.

**యదేచ్ఛగా పుస్తకాలు,యూనిఫారాలు అమ్మకాలు...** ప్రతి విద్యా సంవత్సరం స్టేషనరీ పేరుతో ప్రైవేటు విద్యా సంస్థలు లక్షల రూపాయల్లో దండు కుంటున్నాయి. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎలాంటి నోటు పుస్తకాలు, అచ్చు పుస్తకాలు, విక్రయించరాదనే నిబంధనలు ఉన్న ఎక్కడా పాటించడం లేదు. ఇష్టానుసారం పుస్తకాలు, యూనిఫామ్ ఇతర స్టేషనరీ పేరుతో దోచుకుంటున్న ఈ విద్యాసంస్థలను ప్రశ్నించే నాథుడే కరువయ్యారు. కట్టడి చేయాల్సిన ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో వీరి దోపిడీకి విద్యార్థుల తల్లిదండ్రులు బలైపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీనుండి రక్షించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# పేరూరు పంచాయతీలో వైసీపీ నేతల దౌర్జన్యం

**రిజిస్టర్ భూమిని సైతం కబ్జా చేసేందుకు ప్రయత్నాలు**

**న్యాయం చేయాలని బాధితులు మాధవిలత కుటుంబ సభ్యులు మీడియా ఎదుట ఆవేదన**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** వైసీపీ పాలన పోయినా చంద్రగిరి నియోజకవర్గ పేరూరు పంచాయతీలో మాత్రం వైసిపి నేతల కార్యకర్తల దౌర్జన్యాలకు హద్దు పద్దు లేకుండా పోతుందని, చివరికి తాము రిజిస్టర్ చేసుకున్న భూమిని సైతం కబ్జా చేయటానికి ప్రయత్నిస్తున్నారని బాధితులు మాధవిలత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు మాధవిలత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాజీ ఎంపీ శివప్రసాద్ దగ్గర సర్వేనెంబర్ 529/4ఏలో 30సెంట్లు భూమిని మాధవిలతతో పాటు మరో ముగ్గురు కొనుగోలు చేసి చంద్రగిరిలో 1996లో రిజిస్టర్ చేసుకోవడం జరిగిందన్నారు. ఆ భూమిలో షెడ్లు వేయడం, కరెంటు మీటరు, పంచాయతీ పన్ను కట్టడం జరిగిందని గతంలో పక్క భూమి రాజేంద్ర నాయుడు ప్రోత్బలంతో కొంతమంది రౌడీ మూకలు వచ్చి ఆ షెడ్లను పగలగొట్టడం జరిగిందని బాధపడ్డారు. దీనిపై అప్పట్లో కోర్టుకు వెళ్లడం జరిగిందని కోర్టులో తమకు అనుకూలంగా న్యాయమూర్తి జడ్జిమెంట్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ స్థలాన్ని నేడు ఇండ్లు కట్టుకోవాలని సదును చేయడం జరిగిందన్నారు. అయితే పేరూరు పంచాయతీ సర్పంచ్ కేశవులు ఎంపీపీ మూలం చంద్రమోహన్ రెడ్డి అలియాస్ మూలం బాబు, వైస్ ఎంపీపీ మాధవరెడ్డి మరో వైసీపీ నేత చెంచు మోహన్‌యాదవ్ కొంతమంది రౌడీ మూకల వచ్చి మా భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని బాధపడ్డారు. అంతేకాకుండా ఈ భూమిని వైసిపి రౌడీ మూకలకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కన్నీరు మున్నేరు పెట్టారు. కష్టపడి పైసా పైసా కూడా పెట్టి కొన్న భూమిని వైసీపీ నేతలు కబ్జా చేస్తుంటే ఇటు కూటమి పెద్దలు అటు రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ ఉండడం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై కలెక్టర్, ఎస్పీ, చంద్రగిరి ఎమ్మెల్యే వెంటనే స్పందించి పేరూరు పంచాయతీలో వైసీపీ నేతలు చేస్తున్న అరాచకాలను కట్టడి చేసి మా భూమిని మాకు ఇప్పించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవిలత, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# వైభవంగా ముగిసిన జ్యేష్ఠాభిషేకం

(మొదటిపేజీ తరువాయి)

శాంతి హోమం నిర్వహించారు. మలయప్ప స్వామివారికి, దేవేరులకు స్నపన తిరుమంజనం చేపట్టారు. అనంతరం స్వర్ణ కవచాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీబోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, పేష్కార్ రామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసిన తిప్పారెడ్డి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల పర్యటన నిమిత్తం తిరుపతికి విచ్చేసిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను నగరంలోని గ్రాండ్ ఫార్చ్యూన్ కెన్సెస్ హోటల్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు డాక్టర్ అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి. ఈ సందర్భంగా తిప్పారెడ్డి మాట్లాడుతూ ఇటీవల పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గాంలో జరిపిన కాల్పుల్లో 26 మంది ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. మోడీ నాయకత్వంలో ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్లోని 9 ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి ధ్వంసం చేశారు. ఆ సందర్భంలో కేంద్ర హోంశాఖ క్రియాశీలకంగా వ్యవహరించందని కొనియాడారు. తెలుగు రాష్ట్రాల నుండి హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కొనసాగడం శుభపరిణామం అన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116



## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైన తెజశ్రీకి అభినందనలు

**కుప్పం, మేజర్ న్యూస్:** విశాఖపట్టణం నందు ఈ నెల 16న నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైన చిన్నారి కే.తెజశ్రీని బుధవారం కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అబినందించారు. కుప్పం పురపాలక సంఘం పరిధిలోని జయప్రకాష్ రోడ్డు నందు నివాసం ఉంటున్న శ్రీమతి శ్యామల, కృష్ణంరాజు దంపతుల కుమార్తె చిన్నారి కే.తేజశ్రీ జూన్ 10న జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో జూన్ హ16 నా విశాఖ పట్టణం నందు ప్రభుత్వం నిర్వహించబోయే యోగా పోటీలకు ఎన్నికవడం జరిగినది. కుప్పం పురపాలక సంఘం నుండి రాష్ట్ర స్తాయి యోగా పోటీలకు ఎంపికైన చిన్నారి కే. తేజశ్రీ ని మునిసిపల్ కమిషనరు వి.శ్రీనివాస రావు, ఆయుష్ డా.డి.హేమలత, యోగా మాస్టర్ బి.పవిత్ర లు అబినందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నేతలు. తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈనెల 13 వతేది శుక్రవారం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైఎస్ షర్మిల రెడ్డి సభ గోడ ఆహ్వాన పత్రికలును తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు. శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళిందర్, శబరి రాజన్, గురుమూర్తి, సీతారాం, భాస్కర్ యాదవ్, భాస్కర్ రెడ్డి, ఆంటోనీ, చందు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

### - సర్వసభ సమావేశంలో ప్రజాప్రతినిధులు

**చౌడేపల్లి, మేజర్న్యూస్:** అధికారులు ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిపాలన భవనంలో ఎంపీపీ గాజుల రామ్మూర్తి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సంవత్సర కాలంగా మండలంలో పలు సమస్యలు తీష్ట వేసి ఉన్నాయని అధికారులు అందుబాటులో ఉండి వాటి పరిష్కార మార్గం వైపు దృష్టి సారించాలని కోరారు. స్థానిక ఆసుపత్రు నందు సిబ్బందిని నియమించి ప్రజా ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలన్నారు. మండలానికి మరిన్ని వేరుశనగ విత్తనాలు తీసుకొచ్చి రైతులకు పంపిణీ చేయాలన్నారు మండల అభివృద్ధిలో ఎంపీటీసీ సర్పంచులు భాగస్వాములోని అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకునేలా



ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నరసింహులు యాదవ్, అధికారులను కోరారు. అనంతరం ఆయా శాఖ అధికారులు వారి పనితీరును సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలా మాధవి సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, తహసిల్దార్ హనుమంతు, ఎంఈఓ కేశవరెడ్డి, వ్యవసాయ అధికారిని జ్యోతి అమ్మ, ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం గువ్వల రమేష్ రెడ్డి

### - ఘనంగా గువ్వల రమేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**చౌడేపల్లిరూరల్ మేజర్న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి యువతకి ఆదర్శప్రాయుడని పలువురు ఈ సందర్భంగా మాట్లాడుతూ కీర్తిశేషులు స్వర్గీయ గువ్వల రామకృష్ణారెడ్డి గారి సేవలు మరువ లేమని అదే బాటలో తమకుమారుడు రమేష్ రెడ్డి ప్రజల సేవలో ముందుకు వెళ్తున్నారని అలాంటి నాయకులు నిండు నూరేళ్లు ఆ భగవంతుని ఆశీస్సులతో చల్లగా ఉండాలని కొనియాడారు. బుధవారం ఆయన జన్మదినం సందర్భంగా అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక బస్టాండ్ లో వేడుకగా నిర్వహించి, బాణాసంచాలు పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. స్థానిక బస్టాండ్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించి అందరికీ పంచిపెట్టారు. తర్వాత స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు, బన్ను పంపిణీ చేశారు. అనంతరం అదేవిధంగా మదనపల్లి రక్తదాన నిధికి స్థానిక మండల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు 9 మంది ఇందులో బోయకొండ సుబ్బు ,కుమార్ రెడ్డి తదితరులు రక్తదానం చేశారు. ముక్కుసూటి తనం కుండ బద్దలైనట్లు మాట్లాడే తత్వం గువ్వల రమేష్ రెడ్డి సొంతమన్నారు. అందరి మంచి కోరే ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూల చంద్రమౌళి, గిరిరాజు ,సుధాకర్ రెడ్డి ,అనూష్, అర్జున్, పార్థసారధి నాయుడు, బోయకొండ సుబ్బు, దాదేపల్లిగని ,మనీ, రామాంజులు, వెంకటేష్, రవి, గంగాధర, సోము, సుబ్రహ్మణ్యం రాజు , ధర్మ తేజ ,కుమార్ రెడ్డి ,పంజాని పల్లి బాబు ,వెంకటరమణ, వేలూరు సుబ్రహ్మణ్యం, గిరినాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు గువ్వల రమేష్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి జన్మదినం వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మండలం ఊరందూరు గ్రామంలో టిడిపి తిరుపతి పార్లమెంట్ సెక్రటరీ తాటిపర్తి రవీంద్రనాథ్ రెడ్డి జన్మదినం వేడుకలు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఊరందురు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ టిడిపి పార్టీ ఆవిర్భావం నుంచి రవీంద్రనాథ్ రెడ్డి కుటుంబం ఎంతో కష్టపడ్డారన్నారు. అనంతరం మండల నాయకులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు బత్తిరెడ్డి, పాపిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు రావిళ్ల మునిరాజు నాయుడు, కన్నలి ప్రతాపరెడ్డి, నాగమల్లి దుర్గాప్రసాద్, జయచంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## గరుడసేవలో పాల్గొన్న మాజీ మంత్రి ఆర్.కె.రోజా

**పుత్తూరు, మేజర్ న్యూస్:** వడమాలపేట మండలం అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి జరిగిన గరుడ సేవలో మాజీ మంత్రి ఆర్.కె.రోజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆమెను సాధరంగా ఆహ్వానించగా, వేదమంత్రోచ్ఛరణల నడుమ ప్రసన్న వెంకటేశ్వర స్వామిని ఆమె దర్శించుకున్నారు. మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ ఆలయ మాడ వీధుల్లో నేత్రపర్వంగా జరిగిన గరుడవాహనసేవను తిలకించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గరుడుని సేవాదృక్పథం, మాతృభక్తి, ప్రభుభక్తి, సత్యనిష్ఠ, నిష్కళంకత, ఉపకారగుణం సమాజానికి స్ఫూర్తిదాయకాలని గరుడ వాహనంపై ఉన్న స్వామివారిని దర్శిస్తే మోక్షం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకమన్నారు. నగరి నియోజకవర్గానికి చెందిన ఈ ప్రసిద్ద ఆలయంలో విశిష్ఠత కలిగిన ఈ రోజున స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. ఆలయ సిబ్బంది, అర్చకులు ఆమెను సన్మానించి, తీర్థప్రసాదాలు అందించగా, ఆమె వెంట స్థానిక వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.